# SAMPLE QUESTION PAPER

# SECOND TERM SUMMATIVE ASSESSMENT

# (OCT '2011 – MAR '2012)

# CLASS — IX

# SUBJECT —TELUGU

**Max. Marks — 90**

---

## భాగం – ఎ

్యంశాన్ని చదివి, ప్రశ్నల దిగువ ఇవ్వబడిన సమాధానాల్లో
ానిని ఎన్నుకొని రాయండి. **6 X 2 = 12**

ర్చుకొనడంరెండు రకాలు. భాష కోసం భాష, విషయం కోసం భాష, భాషా స్వభావాలు సమగ్రంగా అధ్యయనం చేయడం మొదటి రకంలోనిది. ంకేతిక విషయాలను, సాహిత్య సాంస్కృతిక విషయాల వంటి వాటినీ నం చెయ్యడం రెండో రకంలోనిది. అలాగే భాష కూడా రెండు రకాలుగా నది. ప్రాచీన (కావ్య) భాష, ఆధునిక (ప్రమాణ) భాష.

ంలో తరతరాల వారసత్వాన్ని అవగాహన చేసుకొని ఆనందించడానికి భాష ఉపయోగపడుతుంది కాని దాన్ని గురించి చెప్పడానికీ, రాయడానికీ భాషే కావాలి. ఎందువల్లనంటే ఏ కాలంలో జీవించేవాడి ఆలోచనా, ్లా, ఆ కాలంనాటి భాషలోనే సాగుతుంటాయి కనుక ప్రాచీన భాష నం పరిమితం. ఆధునిక భాష ప్రయోజనం అపరిమితం. వివిధ శాస్త్ర ను వివరించడానికే కాదు, పూర్వ భాషా సాహిత్యాలను వివరించడానికి ధునిక భాషే కావాలి.

:

రకాలుగా నేర్చుకుంటాం ?

ష కోసం, విషయం కోసం

ియం కోసం, భాష కోసం

ం కోసం, భాష కోసం

ావాల కోసం, కోపాల కోసం

రకాలుగా తయారయింది.

డు రకాలు

ు రకాలు

మిది రకాలు

లుగు రకాలు

iii. ప్రాచీన భాష ఎందుకు ఉపయోగపడుతుంది ?

అ. సాహిత్యంలో వారసత్వాన్ని అవగాహన చేసుకోవడం కోసం

ఆ. ఆనందించడం కోసం

ఇ. అవలంభించడం కోసం

ఈ. బాధ పడడం కోసం

**iv.** ఆధునిక భాష ఉపయోగాలేమిటి ?

అ. ఆధునిక భాషలోని అంశాలు చెప్పడానికి

ఆ. ప్రాచీన భాషలోని అంశాలు చెప్పడానికీ, రాయడానికీ

ఇ. తెలుసుకోవడానికి

ఈ. రాసుకోవడానికి

**v.** ప్రాచీన ఆధునిక భాషల ప్రయోజనాలు ఏటువంటివి ?

అ. ప్రాచీన భాషా ప్రయోజనం పరిమితం, ఆధునికం అపరిమితం

ఆ. నిష్ప్రయోజనం కోసం

ఇ. సొంత లాభం కోసం

ఈ. కావ్యాంశాల కోసం

**vi.** అ. "ప్రాచీనం" వ్యతిరేక పదం రాయండి.

| | |
|---|---|
| అ. నవీనం | ఆ. ప్రాచ్యం |
| ఇ. అప్రాచ్యం | ఈ. నవ్యం |

ఆ. " భాష " వికృతి పదం

| | |
|---|---|
| అ. భావం | ఆ. భాగ్యం |
| ఇ. బాస | ఈ. బాసర |

## భాగం – బి

**2.** కింద సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. **1 X 8 = 8**

" గుంటూరులో చదువుకుంటున్న గోపికి మనస్సు చదువుపై లగ్నం చేయమని తెలుపుతూ సుజాత రాసినట్లుగా ఒక లేఖ."

**3.** ఈ కింది వాటిలో ఏదేని ఒక దానిని గురించి సుమారు రెండు వందల పదాలలో వ్యాసం రాయండి. **1 X 10 = 10**

**1.** మత సామరస్యం

**2.** ఆరోగ్యమే మహా భాగ్యం

**3.** విద్యార్థులు – క్రమశిక్షణ

4. సూత్రము కింద ఇవ్వబడిన ప్రశ్నల దిగువ జవాబులలో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **1 X 5 = 5**

" అకారమునకు ఇ, ఉ, ఋ, లు పరమైనచో క్రమముగా ఏ, ఓ, అర్ లు ఏకాదేశమగును. "

**i.** పై సూత్రం ఏ సంధికి చెందినది ?

అ. అకార సంధి    ఆ. వృద్ధి సంధి
ఇ. గుణ సంధి    ఈ. యణాదేశ సంధి

**ii.** పై సంధికి చెందిన ఉదాహరణ

(అ) దేవాలయం    (ఆ) పిత్రాజ్ఞ
(ఇ) మహర్షి    (ఈ) పితౄణం

**iii.** ఏ, ఓ, అర్ అనగా ?

(అ) సవర్ణములు    (ఆ) గుణములు
(ఇ) వృద్ధులు    (ఈ) అచ్చులు

**iv.** ఏకాదేశమనగా

(అ) శత్రువు వలె వచ్చుట
(ఆ) మిత్రుని వలె వచ్చుట
(ఇ) పూర్వ పర అచ్చులకు బదులుగావచ్చుట
(ఈ) పై మూడూ కావు

**v.** యణ్ణులనగా

(అ) ఇ, ఉ, ఋలు    (ఆ) యవరలు
(ఇ) ఐ ఔలు    (ఈ) సవర్ణాలు

5. కింది పదాలకు సరియైన పర్యాయ పదాలను ఎన్నుకొని రాయండి. **3 X 1 = 3**

**i.** "అంత: పురం"

(అ) శుద్ధాంతం – సిద్ధాంతం    (ఆ) అంతిపురి – రాణివాసం
(ఇ) అంతిపురి – అలకాపురి    (ఈ) రాణివాసం – రాజవాసం

**ii.** "ఊయల"

(అ) డోలిక – డోల    (ఆ) ఉయ్యేల – తొయ్యలి
(ఇ) నుయ్యి – కొయ్యి    (ఈ) ఊయల – రాయలు

**iii.** "అద్దం"

(అ) దర్పణం – ముకురం    (ఆ) దర్పణం – దర్శనం
(ఇ) ముకురం – ముకుందం    (ఈ) దర్భము – దర్భణము

**6.** కింది వానిలో ప్రకృతికి వికృతి, వికృతిని ప్రకృతి సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **4 x ½ = 2**

**i.** " గృహము "

(అ) అద్దము (ఆ) గీము

(ఇ) మృగము (ఈ) గీతం

**ii.** శయ్య

(అ) కొయ్య (ఆ) రొయ్య

(ఇ) సెజ్జ (ఈ) పెయ్య

**iii.** "ప్రభాతము"

(అ) విభాతము (ఆ) పక్షము

(ఇ) సుప్రభాతము (ఈ) విశ్వాసము

**iv.** "అక్షరము"

(అ) క్షరము (ఆ) పక్షము

(ఇ) అక్కరము (ఈ) వక్కలు

**7.** కింది పదాలకు సరైన వ్యతిరేక పదాలను ఎన్నుకొని రాయండి. **4 X ½ = 2**

**i.** "ఎత్తు"

(అ) ఎగురట (ఆ) పల్లం

(ఇ) దిగుట (ఈ) ఎక్కుట

**ii.** "నిర్భయం"

(అ) భయము (ఆ) భవము

(ఇ) అనయము (ఈ) గొనయము

**iii.** "ఆశ్రయం"

(అ) నిరాశ్రయం (ఆ) నిరుత్సాహం

(ఇ) అనాశ్రయం (ఈ) ఆశ్రమం

**iv.** "ప్రత్యక్షం"

(అ) ఎదురుగా (ఆ) సాక్షాత్కారం

(ఇ) అక్షులు (ఈ) పరోక్షం

**8.** కింది జాతీయాలలో రెండింటికి అర్థాలు రాసి సొంత వాక్యాలలో ఉపయోగించండి. **2 X 2 = 4**

**1.** శ్రీకారం చుట్టు
**2.** భగీరథ ప్రయత్నం
**3.** కనుల విందు
**4.** మూడు పూవులు ఆరు కాయలు

**9.** కింది సామెతలలో నాలిగింటికి అర్థాలు రాయండి. **4 X 1 = 4**

**1.** అందరూ అందలమెక్కితే మోసేవారెవరు ?
**2.** అంబలి తాగే వాడికి మీసాలెగ బెట్టే వాడొకడు
**3.** అడుసు తొక్కనేల కాలు కడుగనేల
**4.** దీపం ఉండగానే ఇల్లు చక్క బెట్టుకోవాలి
**5.** ఇంటి పేరు కస్తూరివారు ఇంటిలో గబ్బిలాల కంపు
**6.** హనుమంతుని ముందు కుప్పిగంతులా !
**7.** ఎంత చెట్టుకు అంత గాలి
**8.** కాకిపిల్ల కాకికి ముద్దు.

**10.** కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. **1 X 4 = 4**

**(1)** కొంగ ఎండ్రితో చెప్పిన కపట నీతి వాక్యాలు రాయండి.
**(2)** తుమ్మ చెట్టు అలవాట్లు ఎలాంటివి ?

**11.** కింది వానిలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. **1 X 2 = 2**

**(1)** ఎండ్రి కొంగ బారి నుండి ఎలా తప్పించుకుంది ?
**(2)** శ్రీ శ్రీ విద్యాభ్యాసం ఎలా సాగింది ?

**12.** కింది వానిలో రెండింటికి అర్థ సందర్భ వ్యాఖ్యలు రాయండి. **2 X 3 = 6**

**(1)** పగలే అయినా చలి తీవ్రత హెచ్చింది.
**(2)** కాల నియోగంబు మీర నేరికి శక్యంబు
**(3)** రాసే భాషకు మాట్లాడే భాషే మూలం
**(4)** భూదేవికీ మీకూ వున్న సంబంధం పూర్తిగా తెగిపోయింది.

**13.** కింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి. **1 X 8 = 8**

**1.** కులుకు పసిండి నిగ్గుల దుకూలములన్ ధరియించి ముద్దు బి
డ్డలును, బడంతి నీపొదిగిటన్ని దురింపగఁగన్నెగాడ్పులూ
యెల సదనంబు నూచ, భయమింత యెరుంగక కన్నుమూయు
యలఘు సుఖంబు మాకుఁగలదా ? గిజిగా ! యొకజేని కున్నదా!

2. నీగిజిగాని నామకము, నీ తెలివింబ్రకటించు గూడు, నీ
మైగల సోయగం బవని మానవ కోటికి ముద్దు సేయునో
యీ ! గిజిగాడ ! బీతిలకు; మీవు ధరాతలి నున్న బిట్టుగా
వాగెడు నాస్తికుల్తలలు వంతు రనంతుని చెంత ఖిన్నులై.

**14.** కిందివానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. **1 X 4 = 4**

(1) విష్ణువుకు ఖ్యాతి ఎలా, ఎవరి వల్ల వచ్చిందని కవి అన్నాడు ?

(2) ధరిత్రి మీద నిప్పు రవ్వలు ఎందుకు మండాయి ? ఆ నిప్పు రవ్వలు ఏమిటి ?

**15.** ఈ కింది వానిలో రెండింటికి సందర్భ వ్యాఖ్యలు రాయండి. **2 X 3 = 6**

(1అ) "వివిధ పూజోత్సవములు నిర్విఘ్నములుగ జేసికొనకున్న నీకు బ్రసిద్ధి గలదె".

(2) బూడిదలో వ్రాసుకున్న మాటలు

(3) భూభర్తలు తద్ధనాధికుల పట్టున గర్వము మానుటొప్పగున్.

(4) నీయలఘు సుఖంబు మాకుఁగలదా !

**16.** కింది వానిలో రెండు ప్రశ్నలకు వ్యాస రూప సమాధానం రాయండి. **2 X 5 = 10**

(1) మల్లేశ్వరి జాతీయ స్థాయిలో పొందిన పతకాలను, అవార్డులను వివరించండి.

(2) భర్త ప్రోత్సాహంతో వరలక్ష్మమ్మ చేసిన పనులు తెల్పండి.

(3) ఆజాద్ పత్రికా నిర్వహణను గూర్చి తెలపండి.

(4) అజాద్ వ్యక్తిత్వంలోని విశిష్టతను వివరించండి.

**************************************************************

Code : 007

**SAMPLE QUESTION PAPER**

**(OCT '2011 – MAR '2012)**

**SECOND TERM SUMMATIVE ASSESSMENT**

**SUBJECT —TELUGU**

**CLASS — X**

**Time : 3Hrs.** **Max. Marks — 80**

భాగం 'ఎ'

**1.** కింది గద్యాంశాన్ని చదివి, ప్రశ్నల దిగువ నీయబడిన సమాధానాల్లో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **5 X 2 = 10**

గాంధీ మహాత్ముడు పోరుబందరులో జన్మించాడు. అక్కడ అతని బాల్యంలో చదువు ఏ మాత్రమూ సాగలేదు. అతని తండ్రి పోరుబందరు నుండి రాజకోట వచ్చి కొత్త ఉద్యోగంలో చేరారు. అక్కడ గాంధీ విద్యార్థి జీవితం ప్రారంభం అయింది. అతడు ముందుగా సబర్బను స్కూలులోను, ఆ తరువాత హైస్కూలులోను చేరి చదువుకున్నాడు. విద్యార్థి దశలో అతను ఎక్కువ బిడియంతో ఉండి ఎవరితోను కలసి మెలసి ఉండేవాడు కాదు. ఒకనాడు పరీక్షాధికారి అయిదు మాటలు చెప్పి వాటి వర్ణక్రమాన్ని వ్రాయమన్నాడు. వాటిలో కెటిల్ అనే మాటను గాంధి తప్పుగా వ్రాశాడు.

ప్రశ్నలు:

**i).** గాంధీ ఎక్కడ జన్మించాడు?

క) పోరుబందరు

చ) ఢిల్లీ

ట) హైదరాబాద్

త) అహమదాబాదు

**ii).** గాంధీ ముందుగా ఏ స్కూలులో చదువుకున్నాడు?

క) విద్యానికేతన్ స్కూలులో

చ) సబర్బను స్కూలులో

ట) కేంబ్రిడ్జ్ స్కూలులో

త) థెరెసా స్కూలులో

**iii).** అతడు విద్యార్థిదశలో ఎలా ఉండేవాడు?

క) బాగా ఆడుకునేవాడు.

చ) బాగా నిద్రపోయేవాడు.

ట) ఎవరితోనూ కలిసి మెలసి ఉండేవాడు కాదు.

త) అందరితోనూ కలిసి మెలసి ఉండేవాడు.

**iv).** ఒకనాడు పరీక్షాధికారి గాంధీకి అయిదు మాటలు చెప్పి వాటిని ఎలా రాయమన్నాడు?

క) అయిదు మాటల మొదటి అక్షరాలను మాత్రం రాయమన్నాడు.

చ) ఒక్కమాట మాత్రం రాయమన్నాడు. చ)

ట) కిందివి పైకి పైవి కిందికి రాయమన్నాడు.

త) వాటి వర్ణక్రమాన్ని రాయమన్నాడు.

**v).** గాంధీ ఏ పదాన్ని తప్పుగా రాశాడు.

క) 'కెటిల్' అనే పదాన్ని

చ) 'టికెల్' అనే పదాన్ని

ట) 'కిటిల్' అనే పదాన్ని

త) 'కిటెల్' అనే పదాన్ని

<u>భాగం 'బి'</u>

**2.** కింద సూచించిన పేరు, చిరునామాల తో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి **1 X 6 = 6**

"ఢిల్లీలో నివసిస్తున్న మురళీధరరావు బెంగుళూరు జయనగర్ లో ఉన్న తన మిత్రుడు సుబ్బారావుకు ఢిల్లీలో జరిగిన పుస్తక ప్రదర్శనను గురించి వివరిస్తూ రాసే లేఖ."

**3.** కింది వాటిలో ఏదైన ఒక దానిని గురించి రెండువందల పదాలకు మించకుండా వ్యాసం రాయండి. **1 X 8 = 8**

**1)** మాతృభాషలో విద్యను నేర్చుకోవడం.

**2).** అవినీతి నిర్మూలనం.

**3).** వాతావరణ కాలుష్యం.

<u>భాగం 'సి'</u>

**4.** ఈ కింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువ నీయబడిన ప్రశ్నలకింది జవాబులలో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **4 X 1 = 4**

"శ్రీ గురియింప సంగరము సేయుడు త్రోయుడు మాతృదుఃఖమున్"

**i).** పై పద్యపాదంలో గల గణాలు

క) భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలు ఉన్నాయి.

చ) స, భ, ర, న, మ, య, వ అనే గణాలు ఉన్నాయి.

ట) మ, స, జ, స, త, త, గ అనే గణాలు ఉన్నాయి.

త) న, జ, భ, జ, జ, జ, ర అనే గణాలు ఉన్నాయి.

(ii) శార్దూలం వృత్తపద్యంలో యతి ఎన్నో అక్షరం

క) 10 చ) 11

ట) 13 త) 12

(iii) మత్తేభ వృత్తపద్యపాదంలో ఎన్ని అక్షరాలు ఉంటాయి

క) 21 చ)19

ట) 20 త) 22

(iv) మత్తేభ వృత్తపద్యంలో ఏ గణాలు ఉంటాయి

క) న జ భ జ జ జ ర

చ) మ స జ స త త గ

ట) భ ర న భ భ ర వ

త) స భ ర న మ య వ

**5.** కింది ప్రశ్నలకు జవాబులు రాయండి **4x1=4**

(i) యథాసంఖ్యాలంకారానికి మరోపేరు ఏమిటి?

క) అతిశయోక్తి అలంకారం

చ) క్రమాలంకారం

ట) రూపకాలంకారం

త) ఉపమాలంకారం

(ii) ఉపమాలంకారంలో ఇవి ఉండాలి

క) విశేషణం, విశేష్యం

చ) ఉపమానం, ఉపమేయం, ఉపమవాచకం, నామవాచకం

ట) ఉపమానం, ఉపమేయం, ఉపమవాచకం, సమానధర్మం

త) సామాన్య వాక్యం, విశేష్య వాక్యం

(iii) సామాన్య వాక్యాన్ని విశేష వాక్యంతో సమర్థిస్తే..

క) రూపకాలంకారం

చ) అర్థాంతరన్యాస అలంకారం

ట) అతిశయోక్తి

త) పై మూడూ కాదు.

(iv) రూపకాలంకారం అంటే

క) క్రమాన్ని అనుసరించి చెప్పేది.

చ) ఉపమాన ఉపమేయమునకు చక్కని సామ్యము తెలిపేది.

ట) విశేష వాక్యాన్ని సామాన్య వాక్యంతో సమర్థించేది.

త)ఉపమేయమునందు ఉపమాన ధర్మము నారోపించుట.

**6.** కిందనీయబడిన ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాలలో సరియైన దాన్ని ఎన్నుకొని రాయండి. **4 X 1 = 4**

i) 'సరళము' వ్యతిరేకపదం.

క) అనునాసికము చ) పరుషము

ట) బహుళము త) సరసము

**ii)** 'చిట్టెలుక' విడదీస్తే..

క) చిడు + ఎలుక

చ) చిట్టు + ఎలుక

ట) చిరు + ఎలుక

త) చిఱు + ఎలుక

**iii.** త్రికములు ....

క) ఆ, ఈ, ఏ లు

చ) ఏ, ఓ, ఆర్ లు

ట) అ, ఇ, ఎ,

త) య, వ, ర లు

**iv.** తత్సమము అనగా?

క) అచ్చ తెలుగు పదాలు, సంస్కృత పదాలు.

చ) సంస్కృత పదాలు, మిశ్రమపదాలు.

ట) సంస్కృత ప్రాకృత పదాలతోసమానమైన పదాలు.

త) మిశ్రమపదాలు, ప్రాకృతపదాలతోసమానమైన పదాలు.

**7.** కింది జాతీయలలో రెండింటికి అర్థాలు రాసి, సొంత వాక్య ప్రయోగం చేయండి **2 X 2 = 4**

**1)** పుస్తకాల పురుగు

**2)** కత్తిమీద సాము

**3)** అంకురార్పణ

**4)** చెవి కోసుకొను

**8.** కింది సామెతలలో రెండింటికి అర్థాలు రాయండి. **2 X 1 = 2**

**1)** అభ్యాసం కూసువిద్య.

**2)** ఆలస్యం అమృతం విషం.

**3)** గుడ్డి కంటే మెల్ల మేలు.

**4)** పిల్లకాకికేం తెలుసు ఉండేలు దెబ్బ.

## భాగం 'డి'

**9.** కిందివానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. **1 X 4 = 4**

**1)** అంబేద్కర్ జీవిత నిర్మాతలు ఎవరు?

**2)** శ్రీకృష్ణతులాభారం నాటకంలో రసాభాసకు కారణం ఏమిటి?

**10.** కింది వానిలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. **1 X 2 = 2**

**1)** లక్ష్మీబాయి శారదానికేతనంలో ఎలా చేరింది?

**2)** అంబేద్కరు గురువులు ఎవరు? వారిని గురించి తెలుపండి.

**11.** కింది వాటిలో రెండింటికి సందర్భసహితంగా వ్యాఖ్యానించండి.

**1)** జనం ఘొల్లున నవ్వుతున్నారు.

**2)** నాజీవితంలో అది ఒక సువర్ణావకాశం.

**3)** ఆయన సంపాదనలో చాలా భాగం పుస్తకాలకే ఖర్చయ్యేది.

**4)** ఈ నాటికి అనుకుంటాను, ఆయన చదువుకోని జ్ఞాని అని.

**12.** కింది పద్యాల్లో ఒకదానికి ప్రతి పదార్థం రాయండి.

**1.** ఉరుతర పర్వతాగ్రముననుండి దృఢంబగు జాతిమీద స
త్వరముగ త్రెళ్ళి కాయము హతంబుగ చేయుట మేలు, గాలి మే
పరిదొర వాత కేలిడుట బాగు, హుతాశన మధ్యపాతమున్
పరమగు, చారుశీల గుణవర్జన మర్హముకాదు చూడగన్.

**2.** అన్నువులేదు కుట్రలకు నక్కఁజలేదు కటారు లీఁటెలున్
బన్నుటలేదు శాత్రవులప్రాణముఁదీయుటలేదు నెత్తురున్
జున్ను విధానఁబట్టి తెగజుఱ్ఱుటలేదు జగచ్చరిత్రలోఁ
గన్నదిగాని విన్నదియుఁగాని రణం బిది విక్రమింపుఁడీ!

**13.** కింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. **1**

**1)** సజ్జనుని స్వభావం ఎటువంటిది?

**2)** ఓరుగల్లు గొప్పతనమేమిటి?

**14.** కింది వాటిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. **2 X**

**1)** అభ్రములు సస్యములను తినవు.

**2)** విక్రమము పెదలినటు రూపెత్తి.

**3)** వాళ్ళను చూస్తుంటే పురాతత్వశాస్త్రవేత్తలు గుర్తుకువస్తారు.

**4)** నవ పర్వములేర్పడు జాతి కత్తతిన్.

**5.** కింది ప్రశ్నలలో ఒక దానికి వ్యాసరూప సమాధానం రాయండి. **1 X 8**

**1)** "కొలంబో" నుండి పార్వతీశం తండ్రికి ఏమని ఉత్తరం రాసాడు?

**2)** పార్వతీశం రైలుప్రయాణంలోని ఒక హాస్యస్ఫోరక సన్నివేశాన్ని వివరించండి?

**3)** పార్వతీశం వ్యక్తిత్వమెట్టిది?